### ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ( పిఎంజెజెబివై) కింద క్లెయిమ్ పరిష్కార ప్రక్రియ

రూ. 2,00,000/- క్లెయిమ్ సొమ్ము అకౌంట్‌దారుని నామినీ(ల)కు చెల్లించబడుతుంది. రిస్కు కవర్ వ్యక్తికి అతని/ఆమె యొక్క 18 సంవత్సరాల వయస్సు నుంచి (పూర్తయివుండాలి) 55 సంవత్సరాల వయస్సు వచ్చేంత వరకు (దగ్గరలోని పుట్టిన రోజు) వార్షిక రెన్యువల్ తేదీన చెల్లించబడుతుంది, అంటే 55 సంవత్సరాల వయస్సు వచ్చిన మీదట (దగ్గరలోని పుట్టిన రోజు) మరియు బ్యాంకులో అకౌంట్‌ని మూసివేసిన మీతట మరియు బీమాను అమలులో ఉంచేందుకు బ్యాలెన్స్ తగినంత లేనప్పుడు అర్హత కోల్పోతారు.

రూ. 2,00,000/- డెత్ క్లెయిమ్‌ని ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పరిష్కరిస్తుంది. పాటించబడే ప్రక్రియ ఈ కింది విధంగా ఉంటుంది:

**నామినీ తీసుకోవలసిన చర్యలు**

1. సభ్యుడికి కవరేజి అందించబడుతూ "పొదుపు బ్యాంకు ఖాతా" గల బ్యాంకును లైఫ్ అష్యూర్డ్ యొక్క మరణ ధృవీకరణ పత్రంతో పాటు నామినీ సంప్రదించాలి.
2. క్లెయిమ్ ఫారం మరియు డిశ్చార్జి రసీదును బ్యాంకు నుంచి నామినీ సేకరించాలి లేదా అతను/ఆమె ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ వెబ్‌సైట్ నుంచి ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
3. క్లెయిమ్ ఫారాన్ని మరియు డిశ్చార్జి రసీదును నామినీ పూర్తిచేయాలి.
4. మరణ ధృవీకరణ పత్రంతో పాటు క్లెయిమ్ ఫారం మరియు డిశ్చార్జి రసీదును మరియు నామినీ యొక్క బ్యాంకు ఖాతా యొక్క క్యాన్సిల్డ్ చెక్కు కాపీని బ్యాంకు బ్రాంచికి నామినీ సమర్పించాలి.

**బ్యాంకు తీసుకోవలసిన చర్యలు**

1. మరణ సమాచారం అందిన మీదట సభ్యుని యొక్క కవరేజి అమలులో ఉందా అనే విషయం తెలుసుకునేందుకు, అంటే వార్షిక రెన్యువల్ తేదీకి ముందు, అంటే జూన్ 1వ తేదీకి ముందు, కవరేజి కోసం ప్రీమియం సభ్యుని మరణానికి ముందు మినహాయించబడిందా మరియు ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి రెమిట్ చేయబడిందా అనే విషయం బ్యాంకు సిబ్బంది తమ రికార్డులు పరీక్షించాలి.
2. తమ వద్ద అందుబాటులో ఉన్న వివరాల నుంచి క్లెయిమ్ ఫారాన్ని మరియు నామినీ వివరాలను బ్యాంకు నిర్ధారించుకోవాలి.
3. నామినీ సమర్పించిన క్లెయిమ్ ఫారం మరియు డిశ్చార్జి రసీదును జతచేసిన అనుబంధాల ప్రకారం తన భాగాన్ని బ్యాంకు పూర్తిచేయాలి.
4. బ్యాంకు క్లెయిమ్ సమాచారాన్ని ఈ కింది డాక్యుమెంట్లతో పాటు ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రధాన కార్యాలయానికి సమర్పించాలి.
   - ఎ. సంపూర్ణంగా నింపిన క్లెయిమ్ ఫారం
   - బి. మరణ ధృవీకరణ పత్రం
   - సి. నామినీ యొక్క క్యాన్సిల్డ్ చెక్కు ఫోటోకాపీతో పాటు డిశ్చార్జి రసీదు.

IndiaFirst LIFE INSURANCE

A Joint Venture of Bank of Baroda, Legal & General, Andhra Bank

ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ చిరునామా
పిఎంజెజెబివై – క్లెయిమ్ డిపార్టుమెంట్
ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
301, బి వింగ్, ద క్యూబ్, ఇన్ఫినిటీ పార్క్,
దిండోషి-ఫిల్మ్‌సిటీ రోడ్,
మలాడ్ (ఈ), ముంబయ్ – 400 097.

Contact Person: Mr. Shankar Patil
Phone No.: 022-3325 9743
Mail ID: claims.pmjjby@indiafirstlife.com

**ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవలసిన చర్యలు**

1. క్లెయిమ్ ఫారం సంపూర్ణంగా ఉందా, కావలసినవాటన్నిటితో క్లెయిమ్‌ని సమర్పించారా అని విషయం నిర్ధారించుకోవాలి. ఒకవేళ లేకపోతే, మిస్సింగ్ వివరాలతో సంబంధిత బ్యాంకుకు తిప్పిపంపాలి.
2. క్లెయిమ్‌ని కనుక స్వీకరిస్తే, సభ్యుని కవరేజి అమలులో ఉందా, ఇతర అకౌంట్ దేని ద్వారా అయినా సభ్యుని యొక్క డెత్ క్లెయిమ్ పరిష్కరించబడిందా అనే విషయం క్లెయిమ్స్ బృందం చెక్ చేయాలి.
3. మరొక అకౌంట్ దేని ద్వారా కూడా పిఎంజెజెబివై కింద డూప్లికేట్ క్లెయిమ్ లేకుండా పై ప్రక్రియ చూస్తుంది. ఒకవేళ ఏదైనా క్లెయిమ్‌ని పరిష్కరిస్తే, ఈ విషయం నామినీకి తెలియజేయబడుతుంది, అదే సమయంలో ఒక కాపీ బ్యాంకుకు పంపబడుతుంది.
4. ఒకవేళ కవరేజి అమలులో ఉంటే, సదరు సభ్యునికి క్లెయిమ్‌ని పరిష్కరించకపోతే, డబ్బు నామినీ ఖాతాకు పంపి, ఈ విషయం నామినీకి తెలియజేయబడుతుంది, అదే సమయంలో ఒక కాపీ బ్యాంకుకు పంపబడుతుంది.
5. క్లెయిమ్ చెల్లింపులు నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఇఎఫ్‌టి) ద్వారా మాత్రమే చేయబడతాయి.

క్లెయిమ్‌దారు ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ యొక్క ప్రధాన కార్యాలయానికి క్లెయిమ్ ఫారాన్ని సమర్పించిన చోట, సంబంధిత బ్యాంకు నుంచి అవసరమైన నిర్ధారణ పొందేందుకు, చనిపోయిన అకౌంట్‌దారుని యొక్క సంబంధిత బ్యాంకుకు వెంటనే దీన్ని ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పంపుతుంది. క్లెయిమ్‌ని ప్రాసెస చేసేందుకు క్లెయిమ్ ఫారాన్ని సంబంధింత బ్యాంకు ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రధాన కార్యాలయానికి పంపుతుంది.